క్లుప్తంగా

సౌర విద్యుత్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



సింగాపూర్‌లో ప్లాంట్ ప్రారంభిస్తున్న ఇంద్రనీల్

హుజూరాబాద్: సింగాపూర్ గ్రామంలో బాల వికాస సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంటుకు ఏఐసీటీఈ సహకారంతో సౌర విద్యుత్‌తో ప్లాంట్ నడిచేలా ఏర్పాటు చేయగా.. బుధవారం కిట్స్ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్ ప్రారంభించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ.. సంప్రదాయ విద్యుత్‌తో ప్లాంటును నడపటం ద్వారా అనేక ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం భారత్ అభియాన్ పథకం కింద వచ్చిన నిధులతో ఈ ప్లాంటుకు సౌర విద్యుత్ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎలక్ట్రికల్ విభాగాపతి యోగేష్ పుండలిక్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులున్నారు.

భూమి కబ్జా కాకుండా చూడాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ కనకయ్యకు ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. పట్టణ శివారులోని చిలుక వాగును ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరారు. ప్రభుత్వ భూమికి సమీపంలోనే నిర్మాణాలు జరుగుతున్నాయని, భూమి కబ్జా కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కొలిపాక సమ్మయ్య, పసుల స్వామి, తులసి లక్ష్మణమూర్తి తదితరులున్నారు.

నిధులు మంజూరు చేయాలి

హుజూరాబాద్: పట్టణంలో శ్రీరామ నవమి ఉత్సవాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం కమిషనర్ సమ్మయ్యకు మాజీ కౌన్సిలర్లు వినతిపత్రం సమర్పించారు. నాయకులు గందె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్‌రెడ్డి, అపరాజ ముత్యంరాజు, తోట రాజేంద్రప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మోయతుమ్మెద వాగు పరిశీలన



తిమ్మాపూర్: మోయతుమ్మెద వాగును ఎస్సారెస్పీ, రెవెన్యూ, సర్వే అధికారులు బుధవారం పరిశీలించారు. లోయర్ మానేరు జలాశయంలో పూడికతీతకు టెండర్లు పూర్తి కాగా.. కాంట్రాక్టర్‌కు స్థలాన్ని అప్పగించేందుకు అధికారులు స్థల పరిశీలన చేశారు. రిజర్వాయర్ నుంచి తీసిన పూడిక, ఇసుకను వేరు చేసేందుకు ప్లాంటు ఏర్పాటు చేయాల్సి ఉండగా.. ప్రభుత్వ స్థలాన్ని అధికారులు పరిశీలించారు. సుమారు 41 ఎకరాల స్థలం అవసరముండగా.. ప్రాజెక్టు స్థలాన్ని సర్వే చేసి కాంట్రాక్టర్‌కు అనువైన స్థలాన్ని అప్పగిస్తామని, సంబంధిత అధికారులందరూ కలిసి పరిశీలించారని ఎస్‌ఈ రమేశ్ తెలిపారు. ఎల్‌ఎండీతోపాటు కడెం, మిడ్ మానేరు ప్రాజెక్టుల్లో ఉన్న పూడికను తీసేందుకు ఏథెర్ కంపెనీ కాంట్రాక్టు దక్కించుకుందని, అగ్రిమెంట్ సైతం పూర్తయిందన్నారు. నాగభూషణం, తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్‌కుమార్, మండల సర్వేయర్, కాంట్రాక్టర్ తదితరులున్నారు.

చెట్ల నరికివేతపై ఫిర్యాదు

గంగాధర: నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి పంట పొలాలకు సాగు నీరందించే కాలువల పక్కన ఉన్న తుమ్మ, వేప చెట్లను నిబంధనలకు విరుద్ధంగా అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని నాగిరెడ్డిపూర్ మాజీ సర్పంచ్ ఆకుల అంజయ్య బుధవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. నారాయణపూర్ నుంచి లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్ గ్రామాలున్న సాగు నీటి కాలువలపై ఏపుగా పెరిగిన దాదాపు రూ.10లక్షల విలువ చేసే వేప, తుమ్మ చెట్లను ఇరిగేషన్ అధికారులు ఎటువంటి నిబంధనలు పాటించకుండా అమ్ముకున్నారని, విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు నాటక ప్రదర్శన

రామడుగు: రామడుగులోని జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో గురువారం రాత్రి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి నాటక కళా మండలి రామడుగు ఆధ్వర్యంలో శ్రీవీరబ్రహ్మేంద్రస్వాముల వారి జీవిత చరిత్ర ఉచిత నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

శంకరపట్నం: కేశవపట్నం బస్టాండ్‌లో బుధవారం గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఎంపీవో ప్రభాకర్, కార్యదర్శి నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ హన్మంతు, బండారి తిరుపతి, సదానందం, హిసామొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్య జయంతి



శంకరపట్నం: కొత్తగట్టు గుట్టపై వెలసిన మత్స్య గిరీంద్రస్వామి సన్నిధిలో బుధవారం మత్స్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శేషం మురళీధరాచార్యులు, మాధవాచార్యులు వేదోక్తంగా పూజాకార్యక్రమాలు జరిపించారు. భక్తులు పాల్గొనగా.. అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు.

గుట్ట జాతరకు పోటెత్తిన భక్తులు



చొప్పదండి: గుమ్లాపూర్ గ్రామంలో బుధవారం జరిగిన గుట్ట జాతరకు భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఏఎంసీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ తదితరులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. బండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఆలయ అర్చకుడు బైరి కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన



మానకొండూర్: సైబర్ నేరాలపై దేవంపల్లి ఎస్సీ గురుకుల విద్యార్థులకు సీఐ లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు శిక్షణ ఎస్సై ఎం.క్రాంతికుమార్ బుధవారం అవగాహన కల్పించారు. బ్యాంకు ఓటీపీ నంబర్లను ఇతరులకు షేర్ చేయొద్దన్నారు. సైబర్ వారియర్ హరీశ్, ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కొమురయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు శివప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యేనా..?

- కలగానే కల్వల మినీ ఎల్‌ఎండీ
- హామీగానే వీణవంకలో కమ్యూనిటీ భవనం

వీణవంక: గ్రామాల్లోని పలు సమస్యలు ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోవడం లేదు. నేతల హామీలు కలగానే మారుతున్నాయి. శంకరపట్నం, వీణవంక మండలాల్లోని పలు గ్రామాలకు వరప్రదాయనిగా మారిన కల్వల ప్రాజెక్టును మినీ ఎల్‌ఎండీగా మార్చుతామన్న ప్రతిపాదనలు అటకెక్కాయి. రెండేళ్ల క్రితం కురిసిన వర్షాలకు ఈ ప్రాజెక్టు తెగిపోవడంతో రైతులే తాత్కాలిక మరమ్మతు చేసుకున్నారు. మినీ ఎల్‌ఎండీగా మార్చుతామని గత ప్రభుత్వం రూ.71కోట్ల ప్రతిపాదన చేయగా.. ప్రభుత్వం మారడంతో ఈ సమస్య పెండింగ్‌లో పడింది. దీంతో ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఏదైనా సమావేశం పెట్టాలంటే కమ్యూనిటీ భవనం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలుండగా.. 52వేల జనాభా ఉంది. 30 వేల ఎకరాల్లో సాగుకు అనుకూలమైన భూములున్నాయి.

ఏళ్లుగా నోచుకోని సమస్యలు

- బ్రహ్మణపల్లి, లస్మక్కపల్లి, కొండపాక గ్రామాల వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలు తెగిపోవడంతో నీరు వృథాగా పోతోంది. లస్మక్కపల్లిలో ఈ సమస్య నాలుగేళ్లుగా ఉంది.
- బొంతుపల్లి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలున్నాయి. కానీ ఈ సమస్య ఏళ్లుగా సాగుతోంది.



వర్షాలకు తెగిన కనపర్తి అండర్ బ్రిడ్జి

- వీణవంకలో ఏదైనా సమావేశం ఏర్పాటు చేసుకోవాలంటే కనీసం కమ్యూనిటీ హాల్ లేకుండా పోయింది. అప్పటి మాజీ మంత్రి ఈటల రాజేందర్ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చినా.. ఇప్పటివరకు నెరవేరలేదు.
- బేతిగల్ గ్రామంలోని ఎస్సీకాలనీ నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు సీసీ రోడ్డు వేయాలని రైతులు గతంలో పాలకుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ పరిష్కారం జరగలేదు. వర్షాలు పడితే నడవడానికే ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. సబ్ స్టేషన్ నుంచి పోతిరెడ్డిపేట వరకు తారు రోడ్డు వేయాలని ఆరేళ్లుగా గ్రామస్తులు అధికారుల చుట్టు తిరుగుతున్నారు.
- లస్మక్కపల్లి గ్రామం నుంచి గోవిందపూర్ వరకు రోడ్డు వేయాలని ఏడేళ్లుగా గ్రామస్తులు తిరుగుతున్నారు.
- చల్లూరు గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తారని ఆరేళ్లుగా ఎదురుచూస్తున్నారు. కానీ అందని ద్రాక్షలా మిగిలిపోయింది.
- కనపర్తి–వీణవంక గ్రామాల మధ్య రోడ్డు తెగిపోయి మూడేళ్లు గడిచినా పట్టించుకున్న నాథుడే లేడు. బేతిగల్–కనపర్తి గ్రామాల మధ్య కూడా వర్షాలకు రోడ్డు దెబ్బతింది.



కనపర్తి-బేతిగల్ గ్రామాల మధ్య రోడ్డు దుస్థితి

- ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు కలగజేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని మండల ప్రజలు ఆశిస్తున్నారు.

కల్వలను మినీ ఎల్‌ఎండీగా మార్చాలి

కల్వల ప్రాజెక్టును అభివృద్ధి చేయాలి. మినీ ఎల్‌ఎండీగా మార్చేందుకు గత ప్రభుత్వం ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసింది. మినీ ఎల్‌ఎండీగా చేస్తే శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట మండలాల రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది. లస్మక్కపల్లి నుంచి గోవిందాపూర్ గ్రామం వరకు రోడ్డు వేయాలి. బ్రహ్మణపల్లి, లస్మక్కపల్లి, కొండపాక చెక్‌డ్యాంలకు మరమ్మతు చేయించాలి. వీణవంకలో కమ్యూనిటీ భవనం లేక సమావేశాలు పెట్టుకోవాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. **– నాగిడి సంజీవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు**



చొప్పదండి: నివాళి అర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



గన్నేరువరంలో నివాళి అర్పిస్తున్న నాయకులు

సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళి

చొప్పదండి: పాపన్న వర్ధంతిని పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మార్కెట్ చౌరస్తాలో పాపన్న చిత్రపటం ఎదుట శ్రద్ధాంజలి ఘటించారు. గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్యగౌడ్, చేపూరి సత్యనారాయణగౌడ్, ముద్దం తిరుపతిగౌడ్, బైరగోని కిట్టుగౌడ్, బొడిగె నందిగౌడ్, పెరుమాండ్ల రవీందర్‌గౌడ్, బొడిగె గంగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న వర్ధంతి నిర్వహించారు. కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్, ఇల్లందకుంట శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి హాజరై నివాళి అర్పించారు. నాయకులు పొనగంటి మల్లన్న, ఎర్రం సతీశ్‌రెడ్డి, సుంకరి రమేశ్, గూడెపు సారంగపాణి, సాయిని రవి, బోంగోని వీరన్నగౌడ్, శ్రీపతి నరేశ్, సారంగం, పొనగంటి రాము, ఎలగందుల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నంలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గన్నేరువరం: సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని గన్నేరువరంలోని గౌడ సంఘం భవనంలో బుధవారం నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి బుర్ర మల్లేశ్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు నల్లగొని మల్లయ్యగౌడ్, బుర్ర ఎల్లయ్యగౌడ్, ఇక్కుర్తి పర్శరాంగౌడ్, బుర్ర అనిల్‌గౌడ్, బండారి రవీందర్‌గౌడ్, గుండా నర్సయ్యగౌడ్, బుర్ర రవీందర్‌గౌడ్, కందల నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్: సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని బుధవారం గౌడ సంఘం మండల అధ్యక్షుడు పైడిపల్లి తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమారం, సర్వాయిపేటల్లో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పైడిపల్లి రవీందర్‌గౌడ్, పంతంగి రవీందర్, అనగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: పాపన్న ఆశయాలను కొనసాగిస్తామని మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రం, ఆయా గ్రామాల అధ్యక్షులు మధు, ముంజ వెంకన్న, బుర్ర శ్రీనివాస్, పరశురాములుగౌడ్, కక్కెర్ల లక్ష్మీనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ సర్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: గోపాల్‌రావుపేట గ్రామంలో గౌడ సంఘం, పాలకవర్గం నివాళి అర్పించారు.

సన్న బియ్యం పథకం సువర్ణాధ్యాయం

రామడుగు: పేద ప్రజలు ధనికుల ఇళ్లలో తినే సన్న బియ్యం తినాలని ముఖ్యమంత్రి ప్రతి నెల ఆరు కిలోల సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టడం దేశంలోనే సువర్ణాధ్యాయంగా నిలుస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. వెదిర గ్రామంలో బుధవారం కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించారు. లబ్ధిదారులకు బియ్యం అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 150 కేంద్రాలను ప్రారంభించబోతున్నామన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాశ్, డీఎస్‌వో శంకర్‌రావు, కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పిండి సత్యంరెడ్డి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్, డైరెక్టర్ తొరికొండ నారాయణ, పోడేటి శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

తిమ్మాపూర్: నియోజకవర్గంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రేణికుంటలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు రేషన్ బియ్యం పంపిణీ చేశారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

గంగాధర: మంగపేట గ్రామంలో బుధవారం అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా అందజేస్తారన్నారు. ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ అనుపమరావు, ఎంపీడీవో రాము తదితరులు పాల్గొన్నారు.

వీణవంక: నిరుపేదల కోసం సన్న బియ్యం పథకం ప్రారంభించారని, సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి అన్నారు. నర్సింగాపూర్ గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. శీలం సురేందర్‌రెడ్డి, కొండాల్‌రెడ్డి, సమ్మిరెడ్డి, ఖాజా, తిరుపతి, చంద్రమౌళి, గురువయ్య ఉన్నారు.



వెదిరలో సన్న బియ్యం అందజేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే సత్యం

రేషన్ దుకాణాల్లో ప్రధాని ఫొటో పెట్టాలి

జమ్మికుంట: రేషన్ దుకాణాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫొటో పెట్టాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని గణేశ్‌నగర్ రేషన్ దుకాణం వద్ద లబ్ధిదారులకు బీజేపీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బచ్చు శివన్న, ఠాగూర్ రాజేశ్, కంకణాల రమాదేవి, గణేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములను పరిరక్షించాలి

హుజూరాబాద్: హైదరాబాద్‌లోని హెచ్‌సీయూ భూములను పరిరక్షించాలని కోరుతూ బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేలా రాత్రికి రాత్రే అడవులను తగలబెట్టడం మూలంగా వన్యప్రాణులు, జీవచరాలు మరణించాయని ఆరోపించారు. ప్రజా, విద్యార్థి సంఘాలు, వివిధ పార్టీల నాయకులను ప్రభుత్వం అరెస్టులకు పాల్పడిందన్నారు. నాయకులు కోంకటి చంద్రయ్య, మైసచేరాలు, అన్న ప్రశాంత్, రమేశ్, అందేష్ రవి, రవి, ప్రభుశంకర్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో సీపీఎం నాయకుల నిరసన

భూమిని కాపాడాలి

హెచ్‌సీయూలోని భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

దేశ ప్రజలను జాగృతం చేసేందుకే పాదయాత్ర



ఆర్నకొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యం



పోతిరెడ్డిపేటలో మాట్లాడుతున్న వొడితల ప్రణవ్



సైదాపూర్‌లో నాయకుల ర్యాలీ

చొప్పదండి: కాంగ్రెస్ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతోపాటు రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకోబోతున్న తరుణంలో దేశ ప్రజలను జాగృతం చేసి చైతన్యపరిచేందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆర్నకొండలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం సాయంత్రం పాదయాత్ర నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వం

హుజూరాబాద్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. పోతిరెడ్డిపేట గ్రామంలో ఏఐసీసీ పిలుపు మేరకు జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, నాయకులు తదితరులున్నారు.

జమ్మికుంట: దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టేలా రాజ్యాంగ ఉల్లంఘనకు బీజేపీ ప్రభుత్వం పాల్పడుతోందని, దేశ సమగ్రతకు భంగం వాటిల్లుతోందని వొడితల ప్రణవ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ 15వ వార్డులో రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించారు. కేశవపూర్, వావిలాల, మడిపల్లి గ్రామాల్లోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పూల్లారి స్వప్న, ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, మాజీ కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, పొనగంటి రాము, రాయికంటి రాజు, బొంగోని వీరన్న తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: భారత రాజ్యాంగ పరిరక్షణ, సామాన్య ప్రజల హక్కుల కోసం, వారి విలువలను కాపాడేందుకే జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి అన్నారు. బొమ్మనపల్లి గ్రామంలో సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, జిల్లా, మండల నాయకులు దాసరి ప్రవీణ్‌కుమార్, కుతుబుద్దీన్, ఓరుగంటి భారతీదేవి, పూలలచ్చిరెడ్డి, షాబుద్దీన్, అందెమేకల పర్శరాములు, బొమ్మగాని వెంకటేశం, బోయిని వేణు, గట్టు ప్రశాంత్, మాచమల్ల రమణ, కిషోర్, మిట్టపెల్లి ఆదర్శ్, కానుగంటి సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

సైదాపూర్: పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మతతత్వ బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజ్యాంగాన్ని తరచూ అవమానపరుస్తున్నాడని, బీజేపీ నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ తీశారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీనియర్ నాయకులు రాఘవులు, రాజేందర్‌రెడ్డి, అందె వెంకటేశ్వర్‌రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ కిషన్‌నాయక్, బొమ్మగాని రాజు, నవీన్, విద్వాన్‌రెడ్డి, రాజ్‌కుమార్, గడ్డం శేఖర్, మీస భీరయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

వీణవంక: ఈనెల 4 నుంచి 11 వరకు జరగనున్న జైభీమ్ జైబాపు జైసంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, ఇన్‌చార్జిలు కల్వల రాంచంద్రం, గోపు మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 4న చల్లూరు గ్రామంలో ప్రారంభమై 11న వీణవంకలో ముగుస్తుందని, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్‌హుస్సేన్, గంగాడి తిరుపతిరెడ్డి, ఈదునూరి పైడికుమార్, కల్వల సదాశివరెడ్డి, బండారి లక్ష్మణ్, సురేశ్, నారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యక్రమాలను బహిష్కరించాలి

చిగురుమామిడి: జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదాలతో వస్తున్న కాంగ్రెస్ నాయకుల కార్యక్రమాలను బహుజన ప్రజలు బహిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేశ్ పిలుపునిచ్చారు. బుధవారం చిగురుమామిడిలో విలేకర్లతో మాట్లాడారు.

నియామకం

కాంగ్రెస్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడిగా వినోద్‌రెడ్డి



వినోద్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రణవ్

హుజూరాబాద్: పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన నరేడ్ల వినోద్‌రెడ్డిని కాంగ్రెస్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమిస్తూ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, జిల్లా అధ్యక్షుడు పత్తి మధుబాబు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం సింగాపూర్ గ్రామంలోని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వినోద్‌రెడ్డిని శాలువాతో ప్రణవ్ సన్మానించారు.

గ్రామ అధ్యక్షుడిగా మల్లికార్జున్



మల్లికార్జున్, రాజయ్యను సన్మానిస్తున్న కవ్వంపల్లి

గన్నేరువరం: కాంగ్రెస్ పార్టీ పారువెల్ల గ్రామ శాఖ అధ్యక్షుడిగా మంకాలి మల్లికార్జున్, మండల ఉపాధ్యక్షుడిగా ఈగ రాజయ్య నియమితులయ్యారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి నియామకం పత్రం అందజేశారు. మల్లికార్జున్, రాజయ్యను ఎమ్మెల్యే సన్మానించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, నాయకులు సంగు దేవయ్య, బద్దం రాంరెడ్డి, లింగంపెల్లి శ్రీకాంత్, తిరుపతిరెడ్డి, న్యాత జీవన్, ఈగ నర్సయ్య, మంకాలి లస్మయ్య, రామయ్య, అంజయ్య, యల్లా శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



సమావేశమైన మండల సమాఖ్య సభ్యురాళ్లు

చిగురుమామిడి: మండల ఉదయలక్ష్మి సమాఖ్య కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. మండల సమాఖ్య కేంద్రంలో ఏపీఎం సంపత్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిపారు. 36 గ్రామైక్య సంఘాలకు సంబంధించిన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఇందులో నుంచి 12 మంది పాలకవర్గ సభ్యురాళ్లను ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా గందె రజిత, సుందరగిరి, కార్యదర్శిగా కోనేటి స్వప్న, చిగురుమామిడి, కోశాధికారిగా గొల్లపెల్లి అరుణ, చిగురుమామిడి ఎన్నికయ్యారు.

సమాజ సేవకులుగా మారాలి

హుజూరాబాద్: రిటైర్డు ఉద్యోగులు సమాజ సేవకులుగా మారాలని వరంగల్ కమర్షియల్ టాక్స్ నోడల్ అధికారి శశిధరాచారి అన్నారు. రాంపూర్‌కు చెందిన సాయిలు కరీంనగర్ కమర్షియల్ టాక్స్ ఆఫీసులో అసిస్టెంట్ మేనేజర్ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం ఓ హోటల్లో జరిగింది.